ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -74 పేజీలు - 08 వెల - 06/- గురువారం 26 జూన్ 2025



# అంతరిక్షంలోకి శుభాంశు శుక్లా

- యాక్సియం-4 మిషన్‌లో భారత వ్యోమగామి
- శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం
- ఫ్లోరిడా నుంచి ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా విజయవంతంగా నింగిలోకి
- శుభాంశు శుక్లాకు రాష్ట్రపతి, ప్రధాని మోదీ అభినందనలు
- 14 రోజుల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో బృందం సభ్యులు

భారత అంతరిక్ష యాత్రల చరిత్రలో మరో మైలురాయి ఆవిష్కృతమైంది. భారత వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి విజయవంతంగా పయనమయ్యారు. ఈ అంతర్జాతీయ బృందానికి ఆయన సారథ్యం వహిస్తున్నారు. ఈ చారిత్రాత్మక ప్రయోగం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ శుభాంశు శుక్లాకు, మిషన్ బృందానికి అభినందనలు తెలిపారు.

మిగతాది 2లో...

# భయాలకు తావులేదు

## పెట్టుబడులు పెట్టండి

- విజయవాడలో ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- గతంలో పారిశ్రామికవేత్తలతో మాట్లాడటానికి నేతలు వెనుకాడేవారన్న సీఎం
- ప్రభుత్వ విధానాలు పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని ఫిక్కీ కితాబు
- వెనుకబడిన ప్రాంతాల్లో అధిక ప్రోత్సాహకాలు అందిస్తామన్న ముఖ్యమంత్రి
- ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడి



**అమరావతి,జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ ):**
రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు నెలకొల్పే పరిశ్రమలకు అధిక ప్రోత్సాహకాలు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారిశ్రామికవేత్తలకు స్పష్టం చేశారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను, ప్రభుత్వ ప్రాధాన్యతలను ఆయన వివరించారు.గత ఐదేళ్ల పాలన తాలూకు చేదు అనుభవాలను పెట్టుబడిదారులు మరిచిపోవాలని, ఇకపై అలాంటి భయాలకు తావులేదని చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించేలా నూతన విధానాలు తీసుకొస్తున్నామని తెలిపారు.

మిగతాది 2లో...

# ఎమర్జెన్సీ చీకటి ఘట్టం



- ఏ భారతీయుడూ మర్చిపోడు: మోదీ
- ఎమర్జెన్సీ విధించి నేటికి 50 ఏళ్లు
- 'సంవిధాన్ హత్యా దివస్'గా జరుపుకుంటున్నామన్న మోదీ

నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శ భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని, ఆ రోజులను ఏ భారతీయుడూ మరిచిపోలేరని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ రోజును దేశ ప్రజలతో పాటు తాము కూడా 'సంవిధాన్ హత్యా దివస్'గా పరిగణిస్తున్నామని తెలిపారు. మిగతాది 2లో...



# సింగయ్య మృతి కేసు...

## క్వాష్ పిటిషన్ వేసిన జగన్

- జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా విషాదం
- జగన్ వాహనం కింద పడి సింగయ్య మృతి
- ఈ కేసులో ఏ2గా జగన్
- ఇప్పటికే డ్రైవర్ అరెస్ట్
- జగన్ బుల్లెట్ ప్రూఫ్ వాహనం సీజ్

**అమరావతి,జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ ):**
వైసీపీ అధినేత జగన్ ఇటీవలి పల్నాడు జిల్లా సత్తెనపల్లి పర్యటన సందర్భంగా విషాదకర ఘటనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. మొత్తం ముగ్గురు వ్యక్తులు ఈ పర్యటన సందర్భంగా చనిపోయారు. మిగతాది 2లో...

# ప్రజలు, కార్యకర్తలతో ప్రతిరోజూ ఫీడ్ బ్యాక్

- జులై 2 నుంచి ప్రభుత్వ విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి - లోకేశ్ పిలుపు
- తల్లికి వందనం, మెగా డీఎస్సీ వంటి హామీల అమలు ప్రస్తావన
- అహంకారం వీడి, ఓర్పు సహనంతో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచన
- రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ఏర్పాటు అన్న మంత్రి
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్న లోకేశ్




2లో



# 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికతకు ప్రశంస

## ముఖ్యమంత్రి రేవంత్‌కి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ

హైదరాబాద్, **జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ ):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ అభినందనలు తెలుపుతూ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భావిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047' దార్శనిక ప్రణాళిక తనను ఎంతగానో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. మిగతాది 2లో...

# పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి

## ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

- మూడు నెలల సమయమిస్తూ తీర్పు
- చాలా కాలంగా పెండింగ్లో ఉన్న పిటిషన్లు
- 2024 జనవరిలో ముగిసిన సర్పంచుల పదవీకాలం
- గడువు ముగిసినా ఎన్నికలు చేపట్టని ప్రభుత్వం
- అడ్డంకిగా మారిన బీసీ రిజర్వేషన్ల సమస్య
- ప్రభుత్వం, పిటిషనర్ల వాదనలు విన్న న్యాయస్థానం
- సుప్రీం ఆదేశాలు ఎందుకు పాటించడం లేదని ఆగ్రహం
- వార్డు, డివిజన్ల విభజనకు నెల రోజుల సమయం
- మొత్తం స్థానిక ఎన్నికల ప్రక్రియకు మూడు నెలలు
- రాష్ట్ర ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు జారీ



2లో

# ప్రతికారంగానికి ప్రభుత్వం అండగా ఉంటుంది




౮8

- పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి
- ఒంగోలులో జర్నలిస్ట్ కాలనీ, ప్రెస్ క్లబ్ నిర్మాణం
- రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఘనంగా ఏపీయుడబ్ల్యుజే రాష్ట్ర మహాసభ

# అంతరిక్షంలోకి శుభాంశు శుక్లా

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందిస్తూ, "భారత్ నుంచి గ్రూప్ కెప్టెన్‌గా వెళ్లిన శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించారు. మీ ప్రయాణం పట్ల దేశం మొత్తం గర్వంగా, సంతోషంగా ఉంది. మీరు, యాక్సియం-4 మిషన్‌లోని ఇతర దేశాల వ్యోమగాములు 'వసుధైక కుటుంబం' అనే భావనను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పారు. నాసా, ఇస్రో మధ్య నెలకొన్న శాశ్వత భాగస్వామ్యానికి ఈ మిషన్ అద్దం పడుతోంది. ఈ యాత్ర సంపూర్ణంగా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు నిర్వహించే ప్రయోగాలు, శాస్త్రీయ అధ్యయనాలు భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు మార్గదర్శకంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ అంతరిక్ష యాత్ర విజయంపై స్పందించారు. భారత్, హంగేరీ, పోలాండ్, అమెరికా దేశాలకు చెందిన వ్యోమగాములతో కూడిన ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారని ప్రధాని మోదీ అన్నారు. కోట్లాది మంది భారతీయుల కలలు, ఆశలు, ఆకాంక్షలను శుభాంశు తనతో పాటు మోసుకెళ్లారని ఆయన అభివర్ణించారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం జరిగిన నిమిషాలకే, వ్యోమగాములు ప్రయాణిస్తున్న వ్యోమనౌక రాకెట్ నుంచి విజయవంతంగా విడిపోయి, భూకక్ష్యలోకి ప్రవేశించింది. సుమారు 28 గంటల ప్రయాణం అనంతరం, గురువారం సాయంత్రం 4:30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఈ వ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానం కానుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లా నేతృత్వంలోని బృందం 14 రోజుల పాటు బస చేస్తుంది. ఈ సమయంలో వారు భారరహిత స్థితిలో పలు కీలక ప్రయోగాలు నిర్వహిస్తారు. అంతేకాకుండా, అంతరిక్షం నుంచే ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో, పాఠశాల విద్యార్థులతో, ఇతర ప్రముఖులతో సంభాషించనున్నారు. ఈ యాత్ర ద్వారా అంతరిక్ష విజ్ఞాన రంగంలో మరిన్ని కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజలు, కార్యకర్తలతో ప్రతిరోజూ ఫీడ్ బ్యాక్

## జులై 2 నుంచి ప్రభుత్వ విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి - లోకేశ్ పిలుపు

**మచిలీపట్నం జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ ):**
రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వ విజయాలను జులై 2వ తేదీ నుంచి ప్రతి ఇంటికీ చేరవేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ఏ ఒక్క కార్యకర్తను విస్మరించేది లేదని, వారి సేవలను తప్పనిసరిగా గుర్తిస్తామని ఈ సందర్భంగా లోకేశ్ హామీ ఇచ్చారు.

ఇకపై పార్టీ అధినేత చంద్రబాబు, తాను ప్రతిరోజూ ఐదుగురు ప్రజలు, ఐదుగురు కార్యకర్తలతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు, పార్టీ అంతర్గత సమస్యలపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటామని లోకేశ్ వెల్లడించారు. "కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. పార్టీ సంస్థాగత విషయాలు, సమస్యలపై చంద్రబాబుతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాను. పది నిర్ణయాల్లో ఒక తప్పు జరిగే అవకాశం ఉంటుంది. అలాంటి పొరపాట్లు జరిగినప్పుడు వివిధ స్థాయిల్లోని నాయకుల ద్వారా మా దృష్టికి తీసుకువస్తే వాటిని సరిదిద్దుకుంటాం" అని ఆయన అన్నారు.

గత ఎన్నికలకు ముందు నిర్వహించిన బాబు సూపర్%-%6, బాబు ష్యూరిటీ%-%భవిష్యత్తుకు గ్యారంటీ వంటి కార్యక్రమాలతో పాటు ఎన్నికల అనంతరం చేపట్టిన మన టీడీపీ, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారని ప్రశంసించారు. పార్టీ కార్యకలాపాలను డిజిటల్ విధానంలో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించి పనిచేసిన వారిని గుర్తించాలన్నదే తమ పార్టీ విధానమని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక కూడా కేడర్‌ను మరువకుండా చంద్రబాబు, తాను ప్రతి జిల్లాకు వెళ్లినప్పుడల్లా కార్యకర్తలను కలుస్తున్నామని గుర్తుచేశారు.

**జులై 2 నుంచి గడపగడపకు వెళ్లండి**

జులై 2వ తేదీ నుంచి ప్రతిఒక్కరూ గడపగడపకు వెళ్లి, గత ఏడాది కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. "బాబు సూపర్%-%6 కార్యక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద ఒకే జీఓతో రూ.8,745 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ నిర్దేశిత సమయానికే తల్లికి వందనం పథకాన్ని విజయవంతంగా అమలుచేశాం" అని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామని, పెద్దఎత్తున పరిశ్రమలను ఆకర్షించడం ద్వారా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు శాయశక్తులా కృషిచేస్తున్నామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా వృద్ధులకు రూ.4,000 పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయబోతున్నామని లోకేశ్ ప్రకటించారు.

ప్రజలు అహంకారాన్ని, ఇగోలను ఏమాత్రం హర్షించరని లోకేశ్ పార్టీ శ్రేణులకు హితవు పలికారు. "గత పాలకులు అహంకారంతో వ్యవహరించడం వల్లే వారి సంఖ్య 151 నుంచి 11కి పడిపోయింది. ఏ నాయకుడైనా తప్పుగా ప్రవర్తిస్తే ఆ ప్రభావం పార్టీపై పడుతుంది. ప్రజల్లోకి వెళ్లి ఓర్పు, సహనంతో వారు చెప్పే సమస్యలను వింటూ వాటి పరిష్కారానికి కృషిచేయండి" అని సూచించారు.

గత ప్రభుత్వం కక్షసాధింపు చర్యగా నిలిపివేసిన ఉపాధి హామీ, నీరు%-%చెట్టు పథకాల బిల్లులను 90 శాతం వరకు క్లియర్ చేశామని, మిగిలిన బిల్లులను కూడా జులైలోగా అందజేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యకర్తలపై గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు, పెండింగ్‌లో ఉన్న బిల్లుల వంటి సమస్యలుంటే మంగళగిరిలోని కేంద్ర కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవచ్చని భరోసా ఇచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచి దివాలా తీయించిందని లోకేశ్ విమర్శించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ అన్ని విధాలా సహకరిస్తూ రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తున్నారని అన్నారు. అమరావతి, విశాఖ ఉక్కు, విశాఖ రైల్వే జోన్ వంటి అన్ని కీలక అంశాలపై ప్రధాని సానుకూలంగా ఉన్నారని తెలిపారు. "రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసమే టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ఏర్పడింది. ఈ కూటమిలో మనది పెద్దన్న పాత్ర. ఏవైనా సమస్యలుంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలి" అని దిశానిర్దేశం చేశారు.

టీడీపీ చొరవ వల్లే వక్ఫ్ బిల్లులో నాలుగు కీలక సవరణలు చేశారని, ఇది పార్టీకి ఉన్న కమిట్‌మెంట్‌కు నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీలో ఏ ఒక్క నాయకుడు కూడా గతంలో తాము పడిన ఇబ్బందులు, ఎదుర్కొన్న అవమానాలను మరువకూడదని హితవు పలికారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో తాను ఆయనను కలిసేందుకు తీవ్రస్థాయిలో పోరాడాల్సి వచ్చిందని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తండాలను గ్రామపంచాయతీలో కలపవద్దని కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం దేవునిపల్లి గ్రామపంచాయతీలో తండాలను విలీనం చేయవద్దని గ్రామస్థులు బుధవారం గ్రామ కార్యదర్శి బన్సీలాల్కు వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ ఏర్పాటు కావాలని గ్రామస్థులు చేసిన పోరాట ఫలితంగా పంచాయతీ ఏర్పాటయిందన్నారు. దేవునిపల్లిలో తండాలు విలీనం చేయడం సరికాదని గ్రామస్థులు వాపోతున్నారు దీనిలో పాల్గొన్న వారు మాజీ సర్పంచ్ వార్డు మెంబర్స్, గ్రామ పెద్దలు అన్నగారు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

### -మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 రిపబ్లిక్ న్యూస్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రాయికోడ్ కు చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ లో చేరారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ విజయానికి కార్యకర్తలు ఇప్పటి నుంచే కృషి చేయాలని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు పండగగా ఉండేదని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట స్ఫూర్తితో నేడు మతోన్మాద వ్యతిరేక పోరాటానికి సిద్ధం

### -సిపిఎం పార్టీ పూర్వ కార్యదర్శి పి.మధు పిలుపు

**అనంతపురం జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ )**




సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎమర్జెన్సీ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఎమర్జెన్సీ నాడు- నేడు ర్యాలీ, సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ నుండి గడియారం స్తంభం సమీపాన ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ , సభను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం సిపిఎం నగర కార్యదర్శి వి. రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం సిపిఎం పార్టీ పూర్వ కార్యదర్శి పి.మధు మాట్లాడుతూ జూన్ 25 నాటికి సరిగ్గా 50 సంవత్సరాల క్రితం దేశంలో ఎమర్జన్సీ ప్రకటించబడిందని, అర్థరాత్రి దేశంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు లక్ష 13 వేల మందిని ప్రభుత్వం అరెస్టు చేసారన్నారు . ఇందులో కార్మిక యూనియన్ల నాయకులు, విద్యార్థి నాయకులే ఎక్కువగా ఉన్నారన్నారు.

1974లోనే దేశంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన కార్మిక సమ్మెలు లాగే రైల్వే కార్మికుల సమ్మెను, తమ మనుగడకు ప్రమాదంగా ప్రభుత్వం భావించిందన్నారు. బెంగాల్, కేరళ ప్రభుత్వాల ప్రభావంతో అప్పుడప్పుడే యువకుల్లో వామపక్ష భావాలు ఊపందుకుంటున్నాయనీ అనంతపురం జిల్లాలో గణేనాయక్,గుంతకల్‌లో రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ యూనియన్ నాయకులు జి.జె .రావు (రైల్వే డ్రైవర్) కదలిక ఇమామ్,పెద్దన్న లను అరెస్టు చేశారన్నారు. 18 లక్షల మంది కార్మికుల మీద తీవ్ర నిర్బంధం సాగిందనీ భూములు, భూపంపకం, కార్మికుల హక్కులు, అలాగే రాష్ట్రాలు, రాష్ట్రాల హక్కులు ముందుకొచ్చాయన్నారు. బెంగాల్‌లో సిద్ధార్థ శంకరరాయ్ సెమీ ఫాసిస్ట్ టెర్రర్‌ను సిపిఐ(ఎం) ఎదిరించి పోరాడిందని, ఇది పాలకవర్గ వ్యతిరేక శ్రేణుల్ని ఉత్సాహపరిచిందన్నారు.నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీలో మార్క్సిస్టుల మీద పగబట్టి వ్యవహరించిందన్నారు.వాస్తవంగా నాడు కార్మికులు, విద్యార్థులు, వామపక్ష వాదులే ప్రధాన ప్రతిఘటనదారులన్నారు.యాభయ్యేళ్ళ అనంతరం ఎమర్జెన్సీ చీకటి పాలన గుర్తు చేసుకుంటే, అంతకంటే మరింత ప్రమాదకరమైన పరిస్థితి నేడు కార్పొరేట్ మతోన్మాద నయా ఫ్యాసిస్ట్ పాలనలో ప్రజలు నిర్బంధాన్ని చవిచూడవల్సి వస్తోందన్నారు. ప్రొ.సాయిబాబా యు.ఎ.పి.ఎ. చట్టం కింద ఎలాంటి విచారణ లేకుండా పదేళ్ళ జైలు నిర్బంధాన్ని ఎదుర్కొన్నారు. బ్రిటీష్ పాలనలో రాజద్రోహ నేరం కింద మూడేళ్ళ కంటే ఎక్కువ కాలం విచారణ లేకుండా నిర్బంధించడానికి వీలు లేదన్నారు.రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ నేడు బిజెపి పాలనలో పదేళ్ళు విచారణ లేకుండా నిర్బంధించే పరిస్థితి దాపురించిందన్నారు. 370 అధికరణం రద్దు అయి జమ్ము కాశ్మీర్, లడక్ లాంటి ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం మృగ్యం అయ్యిందనీ మత విద్వేషాన్ని రెచ్చగొట్టి దేశ సమైక్యత మీద విశ్వాసాన్ని దెబ్బ తీస్తోందన్నారు.గో సంరక్షణ పేరుతో ఆర్ఎస్ఎస్ మూక దాడులు పేట్రేగి పోతున్నాయనీ దేశంలో ఇదివరకు ఎన్నడూ లేని స్థాయిలో అస్తిత్వ రాజకీయాల ప్రాతిపదికన పరమత ద్వేషాన్ని రెచ్చగొట్టడం, సాటి పౌరుల్ని పరాయివారుగా పాలకులే చిత్రించడం సాగిపోతున్నదన్నారు.

## సింగయ్య మృతి కేసు...

# క్వాష్ పిటిషన్ వేసిన జగన్

**(మొదటి పేజీ తరువాయి)** జగన్ వాహనం చక్రాల కింద్ర పడి సింగయ్య అనే వ్యక్తి దుర్మరణం చెందారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఈ ఘటనకు సంబంధించి జగన్ తో పాటు, కారు డ్రైవర్, పలువురు వైసీపీ నేతలపై కేసు నమోదయింది. ఈ కేసులో జగన్ ఏ2గా ఉన్నారు. ఇప్పటికే కారు డ్రైవర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. జగన్ బుల్లెట్ ప్రూఫ్ కారును కూడా సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో జగన్ తో పాటు కేసులోని ఇతర నిందితులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. పిటిషన్ ను స్వీకరించిన హైకోర్టు... రేపు విచారణ జరుపుతామని తెలిపింది.

# పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి

హైదరాబాద్, **జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ ):**
తెలంగాణ హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై దాఖలైన పిటిషన్లకు సంబం ధించిన తుది తీర్పును న్యాయస్థానం బుధవారం వెలువరించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు నెలల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. వీలైనంత త్వరగా 30 రోజుల్లో వార్డుల విభజన పూర్తిచేసి, ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచించింది. 2024 జనవరి 31వ తేదీన సర్పంచుల పదవీకాలం ముగిసింది. గడువు ముగిసి ఒకటిన్నరేళ్లయినా ఎన్నికలు నిర్వహించకపోవడంపై న్యాయస్థానంలో ఆరుపిటిషన్లు దాఖలు అయ్యాయి. సర్పంచ్ల పరిపాలన లేక గ్రామాల అభివృద్ధి వెనుకబడుతోందని బీఆర్ఎస్, బీజేపీ ఆరోపించాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలపై తీర్పును జస్టిస్ టి .మాధవిదేవి వెలువరించారు. తొలుత పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. గతేడాది జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగిసినా ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండాప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందన్నారు. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను స్పెషల్ అధికారు లకు అప్పగించడం, రాజ్యాంగానికి, తెలంగాణ పంచాయ తీరాజ్ చట్టాలకు విరుద్ధం అని పేర్కొన్నారు.

**బీసీ రిజర్వేషన్ల బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే..**

కాగా, ఎన్నికల సంఘం తరపున సీనియర్ న్యాయవాది జి. విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపిన అనంతరం ప్రక్రియ పూర్తి చేయడానికి మరో రెండు నెలల సమయం పడుతుందన్నారు.

**రిజర్వేషన్ల ఖరారుతో పాటు**

దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోక పోతే స్టేట్ ఎలక్షన్ కమిషన్ చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని అడిగారు. దీనికి న్యాయవాది సమాధానమిస్తూ రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి వచ్చే మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వ హించాలని తీర్పును వెలువరించారు.

# ఎమర్జెన్సీ చీకటి ఘట్టం

● ఏ భారతీయుడూ మర్చిపోడు: మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ఎమర్జెన్సీ కాలంలో నాటి పాలకులు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను పూర్తిగా పక్కనపెట్టారని ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో ప్రాథమిక హక్కులను కాలరాశారని, పత్రికా స్వేచ్ఛను దారుణంగా అణచివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, చివరికి సామాన్య పౌరులను కూడా అన్యాయంగా జైళ్లలో నిర్బంధించారని ఆరోపించారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్నే అరెస్టు చేసినట్లుగా అనిపించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఎమర్జెన్సీ నాటి భయానక పరిస్థితులను ఏ భారతీయుడూ అంత తేలికగా మరచిపోలేరని ప్రధాని పునరుద్ఘాటించారు. ఆ దుర్మార్గమైన పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రతి ఒక్కరికీ తాను సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు మొక్కవోని దీక్షతో పోరాటం చేశారని గుర్తుచేశారు. వారి అలుపెరగని పోరాటం వల్లే చివరికి ఎమర్జెన్సీని ఎత్తివేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను మరింత బలోపేతం చేస్తామని, వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మోదీ తెలిపారు. పేదలు, అణగారిన వర్గాల ప్రజల కలలను సాకారం చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో తాను ఒక పుస్తకాన్ని తీసుకురాబోతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా తన ప్రస్థానం, ఎమర్జెన్సీ రోజుల్లో నెలకొన్న క్లిష్ట పరిస్థితులు, తన అనుభవాలను ఆ పుస్తకంలో వివరంగా పొందుపరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పుస్తకం ద్వారా నాటి చీకటి రోజులకు సంబంధించిన అనేక తెలియని విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

# భయాలకు తావులేదు




(మొదటి పేజీ తరువాయి)

"ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో పెట్టుబడులు పెట్టండి. రాయలసీమ ప్రాంతం గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, హైటెక్ పరిశ్రమలకు అనువుగా ఉంటుంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు గూగుల్ వంటి సంస్థలు రానున్నాయి, విశాఖ కేంద్రంగా సీ-కేబుల్ కూడా ఏర్పాటు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మంచి అవకాశాలు ఉన్నాయని, అమరావతి పరిసరాల్లో కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం వ్యాలీ, ఇన్నోవేషన్స్‌పై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో సంపద సృష్టి జరగాలని, ఆ సంపదను పేదలకు సంక్షేమ రూపంలో అందించి, పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందించడమే తన లక్ష్యమని చంద్రబాబు ఉద్ఘాటించారు. గతంలో ఐటీతో అభివృద్ధికి బాటలు వేశామని, ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్, ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై దృష్టి సారించామని చెప్పారు. టెక్నాలజీ ద్వారా సామాన్యులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ఆయన అన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు పారిశ్రామికవేత్తలు కూడా ముందుకు వచ్చి, సామాజిక బాధ్యతగా పేదలకు సాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికతకు ప్రశంస

(మొదటి పేజీ తరువాయి)

ఈ బృహత్తర లక్ష్య సాధనకు తమవంతు సహకారం అందిస్తామని కూడా బ్లెయిర్ హామీ ఇచ్చారు.
కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన విషయం తెలిసిందే. ఆ భేటీ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' గురించి రేవంత్ రెడ్డి ఆయనకు వివరించారు. ముఖ్యంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ రంగాన్ని మరింత విస్తరించడం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడం వంటి కీలక లక్ష్యాలపై వారి మధ్య చర్చ జరిగింది. ఈ చర్చల నేపథ్యంలోనే టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ సంస్థకు, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' రూపకల్పన, దాని సమర్థవంతమైన అమలుకు సంబంధించి ఇరు పక్షాల ప్రతినిధులు ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను కూడా మార్చుకున్నారు. తాజాగా, ఈ ఒప్పందం, చర్చల కొనసాగింపుగా టోనీ బ్లెయిర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికత పట్ల తన ప్రగాఢమైన అభినందనలు వ్యక్తం చేస్తూ, ఈ లక్ష్య సాధనలో తమ ఇన్‌స్టిట్యూట్ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతను బ్లెయిర్ కొనియాడారు.

## కొత్త ఇండ్లు నిర్మాణానికి అర్హులైన వారికి పొజిషన్ సర్టిఫికెట్స్





**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 25) :** పాణ్యం నియోజకవర్గం పరిధిలోని ఓర్వకల్లు మండలంలో హుసేనాపురం గ్రామం లో బుధవారం నంద్యాల జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో హుసేనాపురం గ్రామంలో కొత్త ఇండ్లు నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్స్ గ్రామ ప్రజలకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విద్యాసాగర్, సచివాలయం సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం ఫోటో దగ్గరుండి పెట్టించిన జనసేన అధ్యక్షులు వాసిరెడ్డి భాస్కరావు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
కొడవటి కళ్ళు సచివాలయంలో డిప్యూటీ సీఎం ఫోటో పెట్టకపోవడంతో కొడవటి కళ్ళు గ్రామ జనసేన అధ్యక్షులు వాసిరెడ్డి భాస్కరావు తాను స్వయంగా పవన్ కళ్యాణ్ ఫోటో చేయించి పెట్టిస్తున్నాము. టీమ్ రమాదేవి. గ్రూప్ క్రియేటర్ కొమ్మా నరష్ గ్రూపులో ప్రతిదానికి మీ స్పందన బావుంది. వీరు చేసిన పనికి ప్రజలు పవన్ కళ్యాణ్ అభిమానులు అతను ఆశయాలు నచ్చినవారు పలువురు చాలా ఆనందం తో ప్రశంసిస్తున్నారు.



## రేషన్ డీలర్లతో సివిల్ సప్లై అధికారులతో చర్చించిన కె. బాలకృష్ణ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో గల రేషన్ డీలర్స్ తో సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసిల్దార్ తో నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె బాలకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం నందు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల జూన్ 26 నుంచి 30వ తారీఖు లోపు జూలై నెలకు సంబంధించి నిత్యవసర సరుకులను 65 సంవత్సరాలు పైబడిన కార్డు దారులకు మరియు బెడ్ రిడెన్ దివ్యాంగులకు డీలర్స్ ద్వారా డోర్ డెలివరీ చేయవలసిందిగా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ మండల అధ్యక్షులు డీలర్లు నందిగామ తాసిల్దార్ సురేష్ బాబు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ రామ్మూర్తి రెడ్డి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాలలో సమాన ప్రతిభతో రాణించాలి

### సామాజిక మాధ్యమాల ఆకర్షణలో పడవద్దు -జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్



**శ్రీ సత్య సాయి జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ )**
సామాజిక మాధ్యమాల ఆకర్షణలో పడవద్దని వాటికి దూరంగా ఉంటూ, బాగా చదువుకొని అన్ని రంగాలలో సమాన ప్రతిభ తో రాణించాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీవి.రత్న ఐపీఎస్ తెలియజేశారు.బుధవారం కొత్త చెరువులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో ఈగల్ క్లబ్ , శక్తి యాప్ పై బాలికలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన శక్తి గ్రూప్స్, ఈగల్ క్లబ్స్ ను కొత్తచెరువు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయించడంతో పాటు, బాల్య వివాహాలు, చిన్న వయసులో కలిగే ప్రేమ, ఆకర్షణ, డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థినీలకు ఎస్పీ అవగాహన కల్పించారు. విద్యార్థినులతో ఎస్పీ నిర్వహించిన ముఖాముఖిలో బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించడం వల్ల అనారోగ్యాల బారిన పడడమే కాక ,నేరాలకు పాల్పడి, జీవితాలను అంధకారం చేసుకుంటున్నారని,ముఖ్యంగా చదువుకునే వయసులో విద్యార్థినులు ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ మొదలైన సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రేమ, ఆకర్షణ వంటి వాటి జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. బాలికలు, మహిళలు ప్రమాదంలో ఉంటే శక్తి టోల్ ఫ్రీ , 7993485111 నంబరుకు వాట్సాప్ ద్వారా సమాచారం అందిస్తే శక్తి టీం సకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను రక్షిస్తుందన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న, విక్రయిస్తున్న సమాచారం తెలిస్తే, 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. 18 సంవత్సరాల లోబడిన ఆడపిల్లలు బాగా చదువుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకూడదన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చైతన్యర్యాలీతో పాటు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థిని విద్యార్థులు చురుగ్గా ఇలాంటి అవగాహనా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బాలికలు అన్ని రంగాల్లో సమాన ప్రతిభతో రాణించాలని, అప్పుడే లింగ వివక్షను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవకాశం ఉంటుందన్నారు.బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు వంటి వాటిపై అవగాహన పెంపొందించుకుని, తమ ఇళ్ళలోనూ, సమాజంలోని అందరిలో అవగాహన పెంపొందిస్తామని విద్యార్థినీలు చెప్పడంతో ఎస్పీ వారిని అభినందించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని ఎస్పీ తెలిపారు. ప్రధానంగా 14 సంవత్సరాల నుంచి కాలేజీ వయస్సు ఉన్న విద్యార్థినీ విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా రేపటి పౌరులగా ఎదిగి సమాజ అభివృద్ధికి పాటుపడాలన్నారు. నేర రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమాల్లో ప్రతి విద్యార్థి తప్పకుండా భాగస్వామ్యులు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, బాలికల, బాలుర ప్రధానోపాధ్యాయులు, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, మహిళా పి ఎస్ సి ఐ గోపీనాథ్ రెడ్డి, పుట్టపర్తి కొత్తచెరువు సిఐలు మారుతి శంకర్, సురేష్, ఎస్సైలు లింగన్న కృష్ణమూర్తి, శక్తి టీం బృందాలు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు

### ట్రాఫిక్ నియంత్రణకు 22 నూతన ద్విచక్ర వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 25)**
ట్రాఫిక్ నియంత్రణ కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన 2 - బుల్లెట్ వాహనాలు, 20 - అపాచి వాహనాలను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం ప్రారంభించారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ఆఫీసు మంగళగిరి నుండి వచ్చిన ఈ వాహనాలను సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, క్రౌడ్ కంట్రోల్ చేయడానికి అత్యాధునిక టెక్నాలజీతో, రూపొందించారన్నారు జిల్లాలోని కర్నూలు ట్రాఫిక్ పియస్ కి, ఎమ్మిగనూరు ట్రాఫిక్ పియస్ కి , ఆదోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లకు ఈ వాహనాలు కేటాయిస్తున్నామన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారని భావిస్తున్నామన్నారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినప్పుడు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎక్కడైనా ఫోర్ వీలర్ వెళ్ళలేని ప్రాంతాలలో టూ వీలర్స్ వెళ్ళి అక్కడ ట్రాఫిక్ సమస్యను తగ్గించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉద్దేశ్యం తో పని చేస్తాయన్నారు. ప్రజల చేతిలో కర్నూలు ట్రాఫిక్ అనే వాట్సాప్ నెంబర్ ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఎక్కడైనా ఓవర్ లోడింగ్, రాంగ్ రూట్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే వారి ఫోటోలను తీసి ఆ వాట్సాప్ నెంబర్ కు పంపిస్తే అటువంటి వారిని ట్రాఫిక్ పియస్ లకు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇవ్వడం, జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అనంతరం డివిఆర్ గ్రూప్స్ అధినేత డి. వెంకటేశ్వర రెడ్డి జిల్లా పోలీసు శాఖకు డిజె డ్రోన్ కెమెరాను అందజేశారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, భాస్కర్ రావు, ప్రసాద్, సిఐలు నాగరాజా రావు,తేజమూర్తి, మన్సురుద్దీన్, అబ్దుల్ గౌస్, రామానాయుడు ఆర్ ఐలు నారాయణ, జావేద్, సోమశేఖర్ నాయక్, ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్, కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఆర్.... ప్రథమచికిత్స పై జిల్లా పోలీసులకు శిక్షణ కార్యక్రమం







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 25)**
సిపిఆర్, ప్రథమ చికిత్స పై జిల్లా పోలీసులకు శిక్షణ , అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో ముందుండే జిల్లా పోలీసు సిబ్బందికి (సిపిఆర్) ప్రథమచికిత్స పై అవగాహన కల్పించారు. ఏమి చేయాలి, ఏమి చేయకూడదో తెలియజేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.గుండెపోటు వచ్చినప్పుడు, స్పృహ తప్పి కోల్పోయినప్పుడు , హాస్పిటల్ కు తీసుకువెళ్ళే 1 గంట లోపు చేసే సీపీఆర్ విధానంపై జిల్లా పోలీసు లకు శిక్షణ , అవగాహన కల్పించడంతో పాటు పోలీసులచే ప్రాక్టీస్ చేయిస్తున్నామన్నారు.మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ సునీల్ యాదవ్ గారు మాట్లాడుతూ...ప్రతి ఇంట్లో సిపిఆర్ పై అవగాహన ఉండడం ముఖ్యమన్నారు. ఎ సమయంలో నైనా ఉపయోగపడవచ్చన్నారు. ప్రతి కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు.పోలీసులకు సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) మరియు ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు. ఎందుకంటే వారు అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సహాయం చేయడంలో మొదటి ప్రతిస్పందనదారులుగా ఉంటారన్నారు. సీపీఆర్ మరియు ప్రథమ చికిత్స నైపుణ్యాలు కలిగి ఉండటం వలన, ప్రమాదాలు జరిగినప్పుడు లేదా గుండెపోటు వచ్చినప్పుడు వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో బాగా ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.రూ. 8 వేల విలువ గల హెల్త్ చెకప్ మెడికల్ కూపన్స్ పోలీసులకు ఉచితంగా అందజేశారు.
పోలీసుల కుటుంబ సభ్యులకు రూ.8 వేల విలువ గల హెల్త్ చెకప్ మెడికల్ కూపన్స్ ను రూ.1000 లకు అందజేశారు.
ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ సునీల్ యాదవ్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి గారు, డిఎస్పీలు బాబు ప్రసాద్, భాస్కర్ రావు, ప్రసాద్, సిఐలు నాగరాజా రావు, తేజమూర్తి, మన్సురుద్దీన్, అబ్దుల్ గౌస్, రామానాయుడు ఆర్ ఐలు నారాయణ, జావేద్, సోమశేఖర్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## డప్పు కళాకారుల పెన్షన్ ను 7వేలకు పెంచాలని

## ఎన్ కుంతలపాడు లో డప్పు నూతన పతాక ఆవిష్కరణ





**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 25)**
ఆదిమ సంప్రదాయ కళాకారులైన డప్పు కళాకారుల పెన్షన్ను 7వేలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ డబ్బు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు,యండి ఆనంద్ బాబు డిమాండ్ చేశారు బుధవారం ఓర్వకల్ మండలం ఎన్ కొంతలపాడు గ్రామంలో 100 డబ్బులతో గ్రామ ప్రారంభంలో ఉన్న ప్రభుత్వ స్కూల్ నుండి గ్రామం మొత్తం దప్పుల దరువుతో ప్రదర్శన నిర్వహించి ఎస్సీ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన కెవిపియస్, జిల్లా కార్యదర్శి బి కరుణాకర్, పథకాన్ని ఎగిరివేశారు,యపిడి కె యస్ జిల్లా అధ్యక్షులుజే మద్దిలేటి, అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యండి ఆనంద్ బాబు, వ్యవసాయ శాఖ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి నాగన్న మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డప్పు చర్మ కారుల పెన్షన్ ఆన్లైన్ నమోదు ప్రక్రియ ను వెంటనే ప్రారంభించాలన్నారు డప్పు పెన్షన్ దరఖాస్తు యేసును 45 సంవత్సరాల కు తగ్గించడంతో పాటు పెన్షన్ ను 7 వేలకు పెంచాలన్నారు డప్పు కళాకారుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 26 నుండి జూలై 1 జులై 2 నా కర్నూలు లో జిల్లా కమిటీ నిర్వహించుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని నిర్వహించబోయే పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ పెద్దబాబు, మండల కార్యదర్శి గుట్టపాడు రామకృష్ణ,ఎ పి డికెయస్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్న మారయ్య, జే వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శుల గురిగింజ నాగరాజు, మల్లె పోగు దస్తగిరి, జిల్లా కమిటీ సభ్యులు మధు, బైరాపురం కృష్ణ ,మంద మాదన్న, మండల నాయకులు మద్దిలేటి, సురేష్, రామాంజనేయులు వివిధ గ్రామాల నుండి హాజరైన డప్పు కళాకారులు పాల్గొన్నారు

# వివాహేతర సంబంధానికి అడ్డు ఉండకూడదనే హత్య

### హత్యకు ప్రియుడిని ఉసిగొల్పిన భార్య -వివరాలు వెల్లడించిన అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు

**అనంతపురం క్రైమ్ జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ )**
బుధవారం అనంతపురం మండలం అక్కంపల్లి-రాచానపల్లి మధ్యలో కుమ్మర నరసాపురం సురేష్ బాబు హత్యకు గురయ్యాడు. దీనిపై అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్లో కేసు సిఆర్.ఎన్ ఓ.150/2025 యూ/ఎస్ 103 (1) బి ఎన్ ఎస్ నమోదైంది. కుమ్మర నరసాపురం సురేష్ బాబు స్థానిక కళ్యాణదుర్గం రోడ్ లో హొటల్ పెట్టుకొని జీవనము సాగిస్తున్నాడన్నారు.ఇతని భార్య అనిత స్థానిక మొదటి రోడ్ లో ఉన్న ఓ హొటల్ లో పని చేస్తోందనీ ఈమెకు 2 నెలల కిందట బాబా ఫకృద్దీన్ తో పరిచయము ఏర్పడిందన్నారు. ఇతను 10 సంవత్సరాల కిందట స్వగ్రామమైన గొరదిండ్ల నుండీ స్థానిక సదాశివ కాలనీకి కుటుంబం సహా మకాం మార్చాడన్నారు.పండ్లు బండిలో వేసుకుని ఊరూరు తిరుగుతూ వ్యాపారం చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో అనిత, బాబా ఫకృద్దీన్ ల మధ్య వివాహేతర సంబంధం మొదలైందన్నారు. భర్త సురేష్ బాబుకు అనుమానం కల్గింది. భార్యను తాగొచ్చి వేధించేవాడు.



తనను అనుమానిస్తుండటం అదే సాకుతో వేధిస్తుండటం, తదితర విషయాలన్నీ ప్రియుడితో వివరించింది. వారి వివాహేతర సంబంధానికి అడ్డు తగులుతున్న భర్తను ఎలాగైనా కడతేర్చితే ఇద్దరం సంతోషంగా ఉండొచ్చని ప్రియుడికి చెప్పింది. ప్రతీరోజు రాత్రి హొటల్ మూసేసి తన భర్త టూవీలర్ పై ఇంటికొస్తారని ఆ సమయంలో అతనిని చంపితే సరిపోతుందని కుట్ర పన్నింది ఇందుకు సరే అని అంగీకరించిన బాబా ఫకృద్దీన్ నిన్న వ్యాపారం నిమిత్తం మార్తాడు గ్రామానికి వెళ్లాడు. ఆసందర్భంగా ఇతనికి అనిత ఫోన్ చేసి ఎలాగైనా ఈరోజు చంపాలని సూచించిందన్నారు.అంతే రోజువారీ చర్యలలో భాగంగా హొటల్ మూసేసి రాత్రి 11 గంటల ప్రాంతంలో నివాస ప్రాంతమైన సదాశివకాలనీకి సురేష్ బాబు టూవీలర్ పై బయల్దేరాడు. మార్గ మధ్యలో బాబా ఫకృద్దీన్ అటాక్ చేశాడు. అక్కడే అందుబాటులో ఉన్న ఖాళీ సీసా సురేష్ బాబుపై విసిరాడు. టూవీలర్ సహా కిందకు పడిన అతనిపై బాబాఫకృద్దీన్ దాడి చేశాడన్నారు.వెంట తీసికెళ్లిన స్క్రూడ్రైవర్ తో పొడిచి ఆతర్వాత బండరాయితో బాది చంపాడు. అక్కడి నుండీ పరారయ్యాడన్నారు.

**నిందితుల వివరాలు:**
(1) బాబా ఫకృద్దీన్, వయస్సు 34 స.లు, గొరదిండ్ల గ్రామం, ఆత్మకూరు మండలం, ప్రస్తుతం సదాశివ కాలనీ, అనంతపురము రూరల్ మండలం.,(2) కుమ్మర నరసాపురం అనిత, వయస్సు 37 స.లు, సదాశివ కాలనీ, అక్కంపల్లి గ్రామం,అనంతపురము రూరల్ మండలం.

**హతుడి వివరాలు :**
కుమ్మర నరసాపురం సురేష్ బాబు, వయస్సు 43 స.లు, సదాశివ కాలనీ, అక్కంపల్లి, అనంతపురము రూరల్ మండలం.

**జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టితో హత్య కేసును సేధించిన పోలీసులు**
అక్కంపల్లి సమీపంలో హత్య జరిగిందనే విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ సీరియస్ అయ్యారు. వెంటనే ఛేదించాలని ఆదేశించారు. అంతేకాకుండ ఎస్పీ గారే స్వయాన పర్యవేక్షించి కేసు ఛేదింపునకు కృషి చేశారు. అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు పర్యవేక్షణలో సి.ఐ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఇద్దరు నిందితులను పక్కా రాబడిన సమాచారంతో కేవలం ఆరు గంటల్లో అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు పర్యవేక్షణలో హత్య కేసు ఛేదించిన సి.ఐ శేఖర్ బృందాన్ని అభినందించారు.

# చిన్నారుల ఆరోగ్యానికి భరోసా

**జిల్లాలో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం -వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇ బి దేవి**





**అనంతపురం హెల్త్ ,జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ )**
జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు ఆర్ బి ఎస్ కే నిర్వహణలో ముందుకు సాగుతున్నాయని చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటోందన్నారు.
సమగ్ర ఆరోగ్యపరిశీలన, స్క్రీనింగ్, ప్రాథమిక చికిత్సలు తదుపరి అవసరమైన వారికి రిఫరల్ కార్యక్రమం ద్వారా ఎం ఓ యు ద్వారా ఖరీదైన మెడికల్ , శాస్త్ర చికిత్సలు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా సేవలను అందిస్తూ చిన్నారుల ఆరోగ్య స్థితిని మెరుగుపరచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు ఇందులో సెకండరీ హెల్త్ , డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారి వివిధ విభాగాల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి బాధ్యతతో నిర్వహిస్తున్నారు.
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆంగన్‌వాడి కేంద్రాలలో 0%-%18 ఏళ్ల వయస్కులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, గుర్తించిన సమస్యలకు డి ఈ ఐ సి ప్రత్యేక వైద్య కేంద్రాలు పి ఓ యూ ద్వారా చికిత్స అందిస్తున్నారన్నారు.ఇందులో ముఖ్యంగా పుట్టుకతో వచ్చే లోపాలు ,పోషకాహార లోపాలు, వ్యాధులు శరీర ఎదుగుదలలో వచ్చు లోపాలు దంత సమస్యలు , కంటి చూపు లోపాలు మొదలైనవి గుర్తించి తగిన వైద్యం అందిస్తున్నారు.

**దాదాపు 343470 లక్షల మందికి పరీక్షలు**
అనంతపురం జిల్లాలో ఇప్పటికే 343470 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సకు తరలించారు. ఈ సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. వైద్య బృందాలు స్కూళ్లు, ఆంగన్‌వాడీలను సందర్శించి ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేస్తున్నాయి.

**అనంతపురం జిల్లాలో లక్ష్యాలు:**
లెక్కల్లో ఇలా: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు: 51,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు:25,మొబైల్ మెడికల్ యూనిట్లు:35,జిల్లా త్వరిత చికిత్స కేంద్రం (డి ఈ ఐ సి ):1,ఆంగన్‌వాడి కేంద్రాలు: 2302, పరీక్షించిన పిల్లలు:121778.
ఆంగన్‌వాడి కేంద్రాలలో - మొత్తం 4డి సమస్యలతో గుర్తించబడిన పిల్లలు: 397
ప్రభుత్వ పాఠశాలలు: 1746,పరీక్షించిన విద్యార్థులు: 221692 ,ప్రభుత్వ పాఠశాలల్లో - మొత్తం 4డి సమస్యలతో గుర్తించబడిన పిల్లలు: 1,243.
ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇ బి దేవి, ఆర్ బి ఎస్ కే నోడల్ అధికారి డాక్టర్ జి. నారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి చిన్నారికి సమగ్ర ఆరోగ్య పరీక్షలతోపాటు తగిన మార్గదర్శకాలు పాటిస్తూ అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో ఆర్ బి ఎస్ కే విజయవంతంగా అమలవుతోందన్నారు.

# ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఐ. ఏ.ఎస్**








**అనంతపురం కలెక్టరేట్ , జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్ )**
ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితి విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వతంత్ర భారత చరిత్రలో ఒక చీకటి అధ్యాయం అంటూ సంవిధాన్ హత్య దివస్ - 2025 (లాంగ్ లైవ్ డెమోక్రసీ)ను నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొనిఎమర్జెన్సీపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ని జిల్లా కలెక్టర్ తిలకించారు (పరిశీలించారు.) అనంతరం భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన వందనం చేశారు, మోర్ పవర్ టు డెమోక్రసీ, లాంగ్ లైవ్ డెమోక్రసీ, వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1975 జూన్ 25 న దేశం లో ఎమర్జెన్సీ విధించిన సమయంలో దేశం కోసం జైళ్లకు వెళ్లి కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం జిల్లా నుంచి చిత్త శుద్ధితో ఉద్యమాలు, పోరాటాలలో పాల్గొని, ఉద్యమలలో వారు అనుభవించిన కష్టలు వారి అనుభవాలను పెద్దలు కండ్లకు కట్టినట్టుగా ఒక సినిమా చూచిన విదంగా వివరించారని వీరికి సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు. ప్రతి సంవత్సరం జూన్ 25న సంవిధాన్ హత్య దినం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు.సంవిధాన్ హత్య దినం మనకు చరిత్ర ను గుర్తు చేయడమే కాదు భవిష్యత్ తరాలకు ఇది ఒక బోధనగా నిలుస్తుందని, మనం ప్రస్తుతం ప్రజా స్వామ్య వ్యవస్థను బలోపేతం చేయవలసిన బాధ్యత ను గుర్తు చేస్తుందన్నారు. భారత రాజ్యాంగం ప్రజల స్వేచ్ఛ సమానత్వం న్యాయానికి పునాది వేసిన గొప్ప పత్రముగా నిలుస్తుంది అన్నారు. మా తాతగారు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారాని, అదే స్ఫూర్తితో ఎమర్జెన్సీ సమయంలో కూడా ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందన్న వివరాలను చిన్నప్పుడు తాతగారి నుండి తెలుసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పి 4 విధానంతో పేద ప్రజల ఆదుకొని వారిని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఉన్నారని, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయడం జరుగుతుందని తెలిపారు.ఎమర్జెన్సీ సమయంలో ఉద్యమాలలో పాల్గొన్న వారికి కొన్ని రాష్ట్రంలో పెన్షన్లు మంజూరు చేసియున్నారని సమావేశంలో పాల్గొన్న వక్తలు కలెక్టర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగిందని, పెంచన్లు మంజూరుకు సంబంధించి రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి కలెక్టర్ సూచించారు.
అనంతరం ఎమర్జెన్సీ సమయంలో జిల్లా నుంచి పాల్గొన్న వారిని జిల్లా కలెక్టర్ శాలువల తో సన్మానించారు.
అంతకు ముందు జిల్లా వాసులైన పరుచూరి రమేష్, శ్రీరంగయ్య, సంధ్యావందనం బద్రీనాథ్, జగన్మోహన్ రావులు ఎమర్జెన్సీని సమయం లో వారు పోరాటాల ఎదుర్కొన్న కష్టాలు,వారి అనుభవాలను సమావేశంలో వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా టూరిజం శాఖ అధికారి జయకుమార్ బాబు, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డివిఈవో వెంకటరమణనాయక్, డిసిఓ అరుణకుమారి, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు వసంతలత, యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాలు,తెగల వారికి లబ్ధి చేకూర్చేలా

# అధికారులు చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**





**అనంతపురం కలెక్టరేట్ జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్ )**
షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన పథకాల లబ్ధి పూర్తిగా అందించాలని, ఇందులో ఎప్పటికప్పుడు పురోగతి ఉండాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో ఎంత లక్ష్యం ఇచ్చారు, ఈ ఏడాది కూడా అదే లక్ష్యాన్ని నిర్దేశించాలని, దానిని సాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాయిల్ హెల్త్ కార్డులను ఎస్సీ లబ్ధిదారులకు లక్ష్యం మేరకు ఇవ్వాలని, స్త్రీ నిధి కింద మహిళలకు రుణాలు అందజేయాలన్నారు. ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద అన్ని పథకాలను అమలు చేసి దేశస్థాయిలో జిల్లా మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఈజిపి రుణాలకు సంబంధించి యూనియన్ బ్యాంక్ పరిధిలో సక్రమంగా మంజూరు చేయడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యేలా జీఎం డిఐసి మానిటర్ చేయాలన్నారు. జిల్లాకు కేటాయించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ లను పూర్తి స్థాయిలో వచ్చేలా చూసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించిన లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూర్చాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, జడ్పీ సిఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిసిఓ అరుణకుమారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపీఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఐసిడిఎస్ పిడీ నాగమణి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, డిపిఓ నాగరాజు నాయుడు, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ భవనం నిర్మించాలి

**భవనానికి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురైంది**

**-స్థల కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**కోట్ల నిధులు వెనక్కి వెళ్లిపోవడం దురదృష్టకరం -ఎస్సీ ఎస్టీ జేఏసీ సాకే హరి**




**అనంతపురం, కళ్యాణదుర్గం జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ )**
అభివృద్ధి సంక్షేమం కోసం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ భవనం నిర్మించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కోరారు.బుధవారం కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంత కుమార్ ను జేఏసీ ఆధ్వర్యంలో కలిసి అంబేడ్కర్ భవనం నిర్మించాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం సాకే హరి మాట్లాడుతూ మూడు దశాబ్దాలు కాలంగా ఎస్సీ నియోజకవర్గంగా కొనసాగినప్పటికీ అంబేడ్కర్ భవనం గురించి ఎవరు ఆలోచించకపోవడం చాలా బాధాకరమన్నారు.కుల,ప్రజా సంఘాల పోరాట ఫలితంగా 95 సెంట్లు అంబేడ్కర్ భవనానికి కేటాయిస్తే కొంత స్థలం అక్రమణాలకు గురి కావడం జరిగిందన్నారు.అధికారులు కబ్జాదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అంబేడ్కర్ భవనం నిర్మాణం కోసం ఇప్పటికే రెండు కోట్లు నిధులు విడుదలైతే నిర్లక్ష్యం కారణంగా నిధులు వెనక్కి వెళ్లిపోవడం దురదృష్టకరమన్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి,అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేటాయించిన స్థలంలో అంబేడ్కర్ భవనాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ అంబేడ్కర్ భవనాలు నిర్మాణాల కోసం విస్తృతస్థాయిలో ఉద్యమాలు చేస్తామన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు చెలిమప్ప,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు.దళిత సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఐదకల్లు రామాంజీ నేయులు,సమత సైనిక్ దళ్ ఈశ్వర ప్రసాద్,జేఏసీ నాయకులు రామకృష్ణ, నారాయణస్వామి,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# సింగయ్య మరణం ముమ్మాటికి జగన్ చేసిన హత్యే

**ఒక దళితున్ని బలి తీసుకొని మళ్లీ బుకాయిస్తున్నాడు**

**జగన్ కు అసలు నైతిక విలువలు ఉన్నాయా -అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**




**అనంతపురం జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ )**
పల్నాడు జిల్లాలో జరిగిన సింగయ్య మరణం ముమ్మాటికి జగన్ చేసిన హత్యేనని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సింగయ్య మృతి విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యల మీద ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉనికి కోసం బల ప్రదర్శనలు చేస్తూ రాష్ట్రంలో సొంత పార్టీ కార్యకర్తలను కూడా జగన్ బలి తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం అనుమతులు లేవని ముందే చెప్పినప్పటికీ వినకుండా ఏదో ఒక అలజడి సృష్టించాలన్న ఉద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. పల్నాడు జిల్లాలో జగన్ కు కేవలం మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చారని కానీ ఆయన ఇతర ప్రాంతాల నుంచి కార్యకర్తలను తీసుకొచ్చి ఒక బల ప్రదర్శనకు దిగారన్నారు. అనుమతులు లేకుండా వేలమందితో ర్యాలీ చేశారని దాని ఫలితంగానే జగన్ వాహనం కింద సింగయ్య పడ్డారన్నారు. తాను చేసిన తప్పు ఒప్పుకోకుండా ప్రభుత్వంతో పాటు పోలీసుల మీద బురద జల్లుతున్నారన్నారు. 679 మంది పోలీసులను జగన్ పర్యటనలో బందోబస్తుకు పెట్టారన్నారు. బెట్టింగులు కట్టి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణకు జగన్ వెళ్లారంటే జగన్ ను ఏమనాలో తెలియడం లేదన్నారు. ఆయనకు ఎక్కడ శవం కనిపిస్తే అక్కడ వాలిపోతారని దాన్ని రాజకీయం చేసేందుకు ఎన్నో కుట్రలు పన్నుతారని దగ్గుపాటి విమర్శలు చేశారు. జగన్ హయాంలో దళితులు చనిపోతే కనీసం పట్టించుకోలేదని ఇప్పుడు సింగయ్య లాంటి దళిత సోదరుడు మరణిస్తే దానికి నైతిక బాధ్యత వహించకుండా బుకాయిస్తున్నాడన్నారు. గతంలో పవన్ కళ్యాణ్, నారా లోకేష్ పర్యటనలను ఏ విధంగా అడ్డుకున్నారో ప్రజలంతా చూశారన్నారు. సింగయ్య మృతిని జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్‌గా తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# పాత్రికేయునికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల "ఆంధ్ర ప్రభ"రిపోర్టర్ జూపాక కిరణ్ ను మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన కిరణ్ తీవ్రమైన కడుపు నొప్పితో గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవల ఇంటికి వచ్చారు. విషయాన్ని తన అంచర్ల ద్వారా తెలుసుకున్న కొప్పుల ఈశ్వర్ బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చల్లూరి రాంచంద్రంగౌడ్, జూపాక కుమార్, నాయకులు మూగల సత్యం, పెద్దూరి భరత్, రంగు తిరుపతి, బందెల నరసయ్య, ఎర్రోళ్ల మహేష్, కనపర్తి సుదాకర్ రావు,గుండ జగదీశ్వర్, కొప్పుల సురేష్, బూపెల్లి జానీ, నక్క సురేష్, ద్యావన పల్లి శివారాజం, ఒల్లల విజయ లక్ష్మి, చెన్న చంద్ర మౌళి, లావణ్య, మూగల భాను, గుమ్ముల అజీత్, మంత్రి మహేష్, మంత్రి రాజు,తదితరులు ఉన్నారు.

# దేశవ్యాప్తంగా ఇథనాల్ ను సరఫరా చేయగలం

**ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**





**వికారాబాద్ జిల్లా జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
యాలాల మండలంలోని ఆర్బీఓఎల్ (రాడికల్ బయోఆర్గానిక్ లిమిటెడ్) ఫ్యాక్టరీలో తయారయ్యే ఇథనాల్ దేశవ్యాప్తంగా సరఫరా చేయటానికి ముందున్నామని ఫ్యాక్టరీ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆర్బీఓఎల్ ఫ్యాక్టరీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.2010లో 60లీటర్ల సామర్థ్యంతో ప్రారంభించి ఇప్పటి వరకు 2లక్షల లీటర్ల ఉత్పత్తి లక్ష్యానికి చేరుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం 2లక్షల లీటర్లలో 1 లక్ష 10వేలు ఇథనాట్, 90వేల లీటర్ల ఈఎసీ తయారు చేస్తున్నామని చెప్పారు. ఈఎన్ఏ ఫార్మా, లిక్కర్ కంపెనీలకు సరఫరా చేస్తుండగా ఇథనాల్ ను ఓఎంసీ, ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్ పీసీఎల్ కంపెనీలకు విక్రయించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజూ 40-80 టన్నులు సీఓటు, 40టన్నుల డైరీ, ఫిష్ ఫీడ్ తయారు చేస్తున్నట్లు తెలిపారు. విదేశీ మాధక ద్రవ్యాన్ని ఆధా చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. భవిష్యత్తులో కంపెనీలను విస్తరించడంతో పాటుదేశానికి కావలసిన సరఫరాను కూడా సప్లై చేయాలని లక్ష్యంగా ఉన్నట్లుగా వివరించారు

# .ఎస్సీ, ఎస్టీ కమిషన్ ని సత్కరించిన సంగారెడ్డి డీసీసీబీ వైస్ చైర్మన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి పట్టణం డీసీసీబీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. అనంతరం డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ఎస్సీ, ఎస్టీ కమిషన్ బక్కి వెంకటయ్య ని శాలువాతో ఘనంగా సత్కరించి, పూలగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి దేవేందర్ రెడ్డి డీసీసీబీ చైర్మన్, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# ' ఏపీలో ఎన్డీయే పాలనకు ఏడాది'

## ఎన్నికలప్పుడు ప్రకటించిన అమలు కానీ హామీలపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి

**విజయవాడ జూన్ 25 ( రిపబ్లిక్ న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీలతో కూడిన ఎన్డీఏ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంలో, 2024 ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన కీలక సంక్షేమ వాగ్దానాలను, చాలా ఆలస్యంగా అమలు చేయడంపై అసంతృప్తి పెరుగుతోంది అంటూ డాక్టర్ ఉప్పుకేటి దేవిప్రసాద్ రిపబ్లిక్ మీడియాతో అన్నారు,'జూన్ 12, 2024న పదవీ బాధ్యతలు స్వీకరించిన ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, ఆర్థిక ఒత్తిడిలో నష్టంలో ఉన్న రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తానని ప్రతిజ్ఞ చేశారు. అయితే, సంకీర్ణ ప్రధాన "సూపర్ సిక్స్" సంక్షేమ పథకాలు చాలావరకు నెరవేరలేదని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (%ూా%) అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ అన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి పాఠశాలకు వెళ్లే పిల్లలకు సంవత్సరానికి



రూ.15,000 ఇస్తామని హామీ ఇచ్చారు, కానీ మొదటి సంవత్సరంలో ఎటువంటి చెల్లింపు జరగలేదు. రెండవ సంవత్సరంలో, రూ.13,000 చెల్లించారు, అందులో రూ.2,000 పాఠశాల అభివృద్ధి కోసం తగ్గించబడింది. అన్నదాత రైతులకు రూ.20,000 అందించే సుఖీభవ పథకం అసలు ప్రారంభించబడలేదు. సంవత్సరానికి మూడు ఉచిత ఎల్.పి.జి సిలిండర్ల హామీ పరిమిత సంఖ్యలో మాత్రమే చేరుకుంది. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 మరియు 18-59 సంవత్సరాల వయస్సు గల మహిళలకు రూ.1,500 పథకం ఇంకా ప్రారంభం కాలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆగస్టు 15 నుండి ప్రారంభం కానుంది, కానీ ఇది జిల్లా అంతర్-జిల్లా మార్గాలకే పరిమితం అవుతుంది. అమరావతి పనులు తిరిగి ప్రారంభమైనప్పటికీ, ప్రాథమిక సౌకర్యాలు ఇంకా కొరవడాయి అనీ ఉప్పులేటి దేవిప్రాసాద్ గారు అన్నారు!

# రిసోర్స్ పర్సన్స్ లకు ట్యాబ్‌లను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలోని మెప్మా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)పాల్గొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెప్మా సిబ్బందికి ఉచితంగా అందజేస్తున్న ట్యాబులను ఆఫీసులో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్‌కి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ**

ఈ ట్యాబుల ద్వారా ఆర్పీలు తమ దైనందిన కార్యకలాపాలను సులభంగా నిర్వహించగలరు సమాచార సేకరణ ప్రక్రియలను వేగవంతం చేయగలరు అని అన్నారు సమాచార సేకరణ ప్రక్రియను వేగవంతం చేయగలరు. ఈ కార్యక్రమం ద్వారా మెప్మా ఆర్పీల పనితీరు మెరుగుపడటమే కాకుండా, పట్టణ పేదరిక నిర్మూలనకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చెప్పారు. టెక్నాలజీ వినియోగంతో ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించవచ్చని



పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న డిజిటల్ పరిపాలనలో ట్యాబ్‌లు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ డి.తులసి వెంకట కృష్ణారావు, పట్నం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ మున్సిపల్ కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వర రావు, నకిరికంటి వెంకట్, పట్టణ సమైక్య అధ్యక్షురాలు షేక్ నాజీమున్ నాయకులు పూసల పుల్లారావు, గింజుపల్లి కృష్ణ, కర్ల జోజి, నోముల రఘు, CO లు కవిత, వెంకట్, ప్రసాద్ మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# విశిష్ట రాజ్యాంగంతో విశ్వగురుగా అఖండ భారత్

**- ప్రజాస్వామ్య స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి - రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిదీ**

**- సంవిధాన్ హత్యా దివస్ ర్యాలీలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)** విశిష్ట రాజ్యాంగంతో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థతో భారత్‌కు విశ్వగురుగా ఎదిగే సత్తా ఉందని. ఇందుకు ప్రతిఒక్కరూ ముఖ్యంగా యువత మద్దతుతో ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.

దేశంలో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం సంవిధాన్ హత్యా దివస్ నేపథ్యంలో విజయవాడ పాత జీజీహెచ్ వద్ద జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేద్దాం. చీకటి రోజులు రానివ్వం. రానివ్వం, చేయిచేయి కలుపుతాం. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెబుతాం. అంటూ ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది చేసిన నినాదాలతో ఆసుపత్రి దారిపొడుగునా ర్యాలీ హోరెత్తింది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెప్పేలా, ఎమర్జెన్సీ నాటి పరిస్థితులపై అవగాహన కల్పించేలా కళాకారుల ప్రదర్శనలు దేశభక్తిని, రాజ్యాంగ విలువల గొప్పదనాన్ని ప్రతిబింబింప జేశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతలు బలమైన, అత్యున్నత రాజ్యాంగాన్ని మనకు గొప్ప బహుమతిని ఇచ్చారని. రాజ్యాంగ ఔన్నత్యంపై ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు, రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్న విషయాన్ని తెలియజేసేందుకు సంవిధాన్ హత్యా దివస్. ప్రజాస్వామ్య యాత్రను నిర్వహించినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ పరిస్థితులు భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రాథమిక హక్కులకు ఎలా భంగం కలిగించాయో, మానవ హక్కుల ఉల్లంఘనకు ఏ విధంగా కారణమయ్యాయనే విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాల ఫలితమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**చీకటి రోజులు రాకూడదని గొంతెత్తుదాం : సీపీ ఎస్వీ రాజశేఖరబాబు**

ఎమర్జెన్సీ వంటి చీకటి రోజులు మరెప్పుడూ రాకూడదని గొంతెత్తుదామని. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునేందుకు చేయిచేయి కలుపుతూ ముందడుగు వేద్దామని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. ఎంతో శ్రమ, పరిశోధన చేసి బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ ఎంతో ఘనమైన రాజ్యాంగాన్ని అందించారని, దురదృష్టవశాత్తు ఎమర్జెన్సీ విధించడం ప్రజలను కలచివేసిందని పేర్కొన్నారు. ఎందరో ప్రజాస్వామ్యవాదులు జైల్లో మగ్గాల్సిన పరిస్థితి ఎదురైందని. ఇలాంటి సందర్భాలు మరెప్పుడూ రాకూడదని పేర్కొన్నారు. సహనశీల దేశంలో మానవ హక్కుల ఉల్లంఘన పరిస్థితి ఎదురుకాకూడదని సీపీ రాజశేఖరబాబు అన్నారు.

**ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు**

రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు




మాట్లాడుతూ 1975, జూన్ 25న దేశంలో అత్యవసర పరిస్థితి విధించారని. దీంతో పౌర హక్కులు, పత్రికాస్వేచ్ఛ హరించబడిందని పేర్కొన్నారు. మన దేశం ప్రజాస్వామ్యానికి పెట్టని కోట అని, ప్రజాస్వామ్య పరిరక్షణకు అహర్నిశలు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో భాగంగా ఈ రోజు నుంచి ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయన్నారు.

కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, ఎన్ఎస్-ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, పర్యాటక అధికారి ఎ.శిల్ప, డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్, డీసీపీ కేజీవీ సరిత, వివిధ కళాశాలల విద్యార్థులు

# తృప్తి క్యాంటీన్ కు ప్రజల నుంచి ఆదరణ

## విజయవాడలో మరో నాలుగు క్యాంటీన్లకు అధికారులు సన్నాహాలు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)** నెల్లూరులో గౌరవ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ఆధ్వర్యం లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన తృప్తి క్యాంటీన్ కు, ప్రజల నుంచి ఆదరణ బాగుండడంతో విశాఖపట్నం, విజయవాడలో మరో నాలుగు క్యాంటీన్లు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉపాధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక వినూత్న కార్యక్రమాల్లో తృప్తి క్యాంటీన్ ఒకటి. బ్యాంకుల నుంచి సంఘాలకు పెట్టుబడి నిధి కింద రుణాలు అందించి వాటితో తృప్తి క్యాంటీన్లు ప్రారంభించాలన్నది పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రణాళిక. విజయవాడలో 4 క్యాంటీన్లను



త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి కంటెయినర్ల సమీకరణ, కిచెన్ ఎక్విప్మెంట్ మొదలగు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో క్యాంటీన్ ఏర్పాటుకు రూ.14.8 లక్షలు అవసరం అవుతుందని అంచనా జన సమ్మర్ధం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలంలో స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా వీటిని ఏర్పాటు చేయడము జరుగుతుంది.

మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్, %ూా, వీఙూహీూ%, ఆంధ్రప్రదేశ్ వారు, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని పంజా సెంటర్, షాదీఖానా సమీపంలోని తృప్తి క్యాంటీన్‌ను సందర్శించారు. జూన్ 25, 2025న భారత ఓవర్సీస్ బ్యాంక్, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ద్వారా తృప్తి క్యాంటీన్ మహిళా లబ్దిదారులకు ఋణ మంజూరు లేఖల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో %ూది% అధికారులు, విజయవాడ నగరపాలక సంస్థ, ప్రాజెక్ట్ ఆఫీసరు (యు.సి.డి), అధికారులు పాల్గొన్నారు.

# మాడుగుల మరియమ్మకు నివాళులర్పించిన సామినేని ఉదయభాను.

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)**



జగ్గయ్యపేట మండలం, గంద్రాయి గ్రామానికి చెందిన మాడుగుల శ్రీనివాసరావు మాతృమూర్తి మాడుగుల మరియమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కాశీ కిషోర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, మాజీ ఎంపీపీ మాతంగి వెంకటేశ్వర్లు, నరసాని రాంబాబు, కుందవరపు సుబ్బారావు,కాకర్ల లక్ష్మీ నారాయణ (చిరంజీవి), న్యాయవాది సామినేని రాము, దేవరగట్ల రాజేంద్ర, గోపి చంద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న బోర్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పట్టణంలోని 11 వ వార్డు, చాపల మార్కెట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న బోర్లను కూటమి నేతలతో కలసి ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో నందిగామ పట్టణం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటులో ఉన్న ఎమ్మెల్యే చొరవతో కూటమి ప్రభుత్వం అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేస్తుందని తెలియజేశారు.

# 26న ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ జట్ల ఎంపికలు

**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు ప్రతినిధి, జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)** ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 26వ తేదీన వీరులపాడు మండలం పొన్నవరం లోని ఏకత్వ పబ్లిక్ స్కూల్ లోని ఇండోర్ హాల్ నందు చైల్డ్ (అండర్ 10), మినీ ( అండర్ 12) బాల బాలికల జిల్లా జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫెన్సింగ్ సంఘ




కార్యదర్శి నాగం సతీష్ బాబు తెలిపారు. చైల్డ్ (అండర్ 10 ) కేటగిరీకి చెందిన బాల బాలికలు జనవరి 01వ తేదీ 2016 గాని తరువాత జన్మించిన వారు అర్హులని అన్నారు. మినీ (అండర్ 12 ) కేటగిరీకి చెందిన బాల బాలికలు జనవరి 1వ తేది 2014 గాని తరువాత జన్మించిన వారు అర్హులని అన్నారు. ఈ ఎంపికలకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ఆసక్తిగల బాలబాలికలు ఫెన్సింగ్ అసోసియేషన్ వారి గుర్తింపు కార్డు, ఆధార్ జిరాక్స్, జననం ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు జూన్ 29వ తేదీన ఉదయం నుండి విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో గల డిఎస్ఏ ఇండోర్ హాల్ నందు జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పూర్తి వివరాలకు ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి నాగం సతీష్ బాబుని ఈ నెంబర్ 95535 28888 ని సంప్రదించాలని కోరారు.

# కేంద్రీయ విద్యాలయ పనులు త్వరితగతిన ప్రారంభించాలని కమీషనర్ ఆదేశాలు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా మీటింగ్ నందు గౌరవ పార్లమెంట్ సభ్యులు వారు శాసనసభ్యులు వారు ఈ జిల్లాలో ప్రతిపాదించిన కేంద్రీయ విద్యాలయాలు త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించి ఉన్నారు. దీనిలో భాగంగా నందిగామ పురపాలక సంఘ పరిధిలో గల తాత్కాలికముగా కేంద్రీయ విద్యాలయమును మహిళ పాలిటెక్నిక్ ట్రైనింగ్ సెంటర్ నందు ఏర్పాటు చేయుట జరిగినది. దీనిలో భాగంగా మునిసిపల్ కమిషనర్ జి.లోవరాజు క్షేత్రస్థాయి పర్యటనలో ప్రస్తుత పరిస్థితిని పర్యవేక్షించి పై అధికారులకు నివేదించుటకు మధిర రోడ్డులో ఉన్న సెంటర్ను పరిశీలించడమైనది. అంతేకాకుండా శాశ్వత భవనములు నిర్మించుటకు రెండు సంవత్సరములు క్రితం ప్రతిపాదించిన స్థలములను కూడా సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమము మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.ఫణి శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 10వ వార్డు లో డ్రైనేజీ కాల్వర్టులను పరిశీలించిన మున్సిపల్ అధికారులు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలతో స్థానిక పదవ వార్డులోని డ్రైనేజీ మరమ్మత్తులు చేయవలసిన కల్వర్టులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు, ఏ ఈ ఫణి శ్రీనివాస్, వార్డు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిత్యం నిరుపేద కుటుంబాలకు ఏనలేని సేవలందిస్తున్న జిఎంఆర్ ఫౌండేషన్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల కేంద్రము లోసామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండే జిఎంఆర్ ఫౌండేషన్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది. కల్హేర్ మండల పరిధిలో మంగలి గంగమ్మ నిరుపేద కుటుంబానికి నెల రోజుల పాటు సరిపడే నిత్యవసర సరుకులను అందజేసింది. ఈ కార్యక్రమం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ సూచన మేరకు నిర్వహించబడింది. ఆ కుటుంబానికి ఆర్థిక మరియు మానసికంగా ధైర్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ సహాయ



కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పరశురాం రెడ్డి, నారాయణఖేడ్ 8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుకారాం,శ్రీనివాస్ సాగర్,అభి పవర్,కల్హేర్ గ్రామ పెద్దలు రఘువీర్, మహేష్ కుమార్,నాగరాజ్, సాయిరాం, బాగయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సహాయం చేయడంలో జిఎంఆర్ ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఘోరం

## టెన్త్ క్లాస్ తరగతి గదిలో ఆవు మెదడు (బ్రెయిన్) -ప్రత్యక్షంగా చూయించిన సైన్స్ టీచర్

### సైన్స్ టీచర్ వ్యవహారం పై మండిపడ్డ హిందువాదులు -సైన్స్ టీచర్ను సస్పెండ్ చేయాలని బిజెపి నాయకులఆందోళన..

### పోలీసులు విద్యాధికారులు దర్యాప్తు -స్కూల్ టీచర్ ను సస్పెండ్ చేసిన విద్యాశాఖ అధికారులు



మెదడును చూయిస్తున్న సైన్స్ టీచర్









Whereas it has came to the notice of the undersigned that, Smt Khasimbee SA Bio-Science at ZPHS (Girls) Yalal, Yalal (M), Vikarabad District had brought Cow Brain in the name of TLM which caused immense discomfort among the students and hurt the sentiments of Students and parents as per the report of Mandal Educational Officer, Dharur (M), Vikarabad District.

And whereas disciplinary proceedings against Smt Khasimbee SA Bio-Science at ZPHS (Girls) Yalal, Yalal (M), Vikarabad District District are contemplated.

And whereas the under signed, the District Educational Officer, Vikarabad District after careful consideration of the available material and having due regard to the circumstances of the case, competent authority is satisfied that it is necessary to place Smt Khasimbee SA Bio-Science at ZPHS (Girls) Yalal, Yalal (M), Vikarabad District under suspension with immediate effect pending enquiry/ disciplinary action in the public interest.

Now, therefore, in exercise of powers conferred by Sub Rule (1) (C) of Rule 8 of Telangana State, Civil Services (CCA) Rules 1991, the District Educational Officer, Vikarabad District is hereby place Smt Khasimbee SA Bio-Science at ZPHS (Girls) Yalal, Yalal (M), Vikarabad District under suspension from date of communication of this order and he shall continue to be under suspension until the conclusion of the disciplinary proceedings/ termination of all proceedings relating to the charges.

It is further ordered that, during the period of this order remains in force, the headquarters Smt Khasimbee SA Bio-Science at ZPHS (Girls) Yalal, Yalal (M), Vikarabad District, shall not leave the headquarters without obtaining the prior permission of the District Educational Officer, Vikarabad District.

Incumbent is eligible to claim subsistence allowances during the period of her suspension as per rules in vogue.

The receipt of the proceedings should be acknowledged.

District Educational Officer,
Vikrabad District.

To
Smt Khasimbee SA Bio-Science at ZPHS (Girls) Yalal, Yalal (M), Vikarabad District through MEO Yalal (M), Vikarabad District.
Copy to the Head Master, ZPHS (Girls) Yalal, Yalal (M), Vikarabad District.
Copy to the Mandal Educational Officer, Yalal (M), Vikarabad District, he is requested to serve the order to the individual and return the served acknowledgement copy to this office.
Copy to the STO Pargi for information.

టీచర్ ను సస్పెండ్ జారీ చేస్తూ ఉత్తర్వులు

**యాలాల జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
పాఠశాల ప్రారంభంలోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బోధించే సైన్స్ టీచర్ ఖాసీం బి తన వ్యవహార శైలితో పదోతరగతి విద్యార్థులకు ఓ పశువు మెదడు ప్రత్యక్షంగా చూపించడంతో ఫిర్యాదు అందుకున్న విద్యాశాఖ అధికారులు ఆ టీచర్ ను సస్పెండ్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం యాలాల మండలం పరిధిలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. పాఠశాల విద్యార్థులు, అక్కడ పనిచేసే టీచర్ల వివరాల ప్రకారం.. మంగళవారం పాఠశాల సైన్స్ టీచర్ ఖాసీం బి పదో తరగతి గదిలోకి ఓ పశువు మెదడును తీసుకెళ్లి బ్రెయిన్ ఇలా ఉంటుందంటూ విద్యార్థు లకు చూపిస్తూ ఫొటోలు దిగారు. ఆ తర్వాత ఈ ఫొటోలను స్కూల్ గ్రూపులో పోస్ట్ చేయగా, సహచర టీచర్లు నిలదీయడంతో ఫొటోలను డిలీట్ చేశారు. దీని పై తోటి టీచర్లు ప్రశ్నించగా ఎవరి కైనా చెప్పుకోండి అంటూ దురుసుగా సమాధానం చెప్పినట్టు తెలుస్తోంది. ఈ విషయం కాస్త బయటకు పొక్కడంతో బుధవారం బీజేపీ నాయకులు, హిందూ సంఘాలతో కలిసి స్కూల్ ఎదుట ధర్నాకు దిగారు. టీచర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఆయన హిందూ వాదులు ఉన్నత అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎంఈఓ రమేష్ స్కూల్ విద్యార్థులతో , తోటి ఉపాధ్యాయులతో దర్యాప్తు చేపట్టారు అదేవిధంగా పోలీసులు కూడా తమదైన శైలిలో విచారణ చేసారు. విచారణ చేసిన ఎంఈఓ రమేష్ మరియు పోలీసులు తమ ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో జిల్లా విద్యాధికారి స్థానిక జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలించిన కలెక్టర్ విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా విద్యాశాఖ అధికారులు టీచర్లు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా వారు ఈ విధంగా జరగా రాదని హిందూ వాదులు సబ్ కలెక్టర్కు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది.

# రూ 30 వేల విలువ గల గంజాయి పట్టివేత

### విక్రయించిన వ్యక్తిని అదుపులో తీసుకున్న టాక్స్ ఫోర్ట్స్ పోలీసులు









**తాండూరు, జూన్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు పట్టణంలో ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడని సమాచారంతో విక్రయాలకు పాల్పడుతున్న ఆ వ్యక్తిని జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన బుధవారం జరిగింది. పోలీసుల తెలిపిన ప్రకారం తాండూరు పట్టణం ముర్షద్ దర్గా ప్రాంతానికి చెందిన రఫీక్ అనే యువకుడు గంజాయి విక్రయాలు జరుపుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు బుధవారం తాండూరు పట్టణం విలియమూన్ స్కూల్ సమీపంలో నిందితుడు రఫీక్ ను టాక్స్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని తాండూరు పోలీసులకు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు 1కిలోన్నర గంజాయి ప్యాకెట్లను స్వాదీనం చేసుకున్నారు. నిందితుడితో పాటు ప్యాకెట్లను స్వాదీనం చేసుకుని పోలీస్టేషన్ కు తరలించారు. మరోవైపు నిందితుడు కర్ణాటక రాష్ట్రం నుంచి తీసుకవచ్చి ఇక్కడ విక్రయాలు చేపడుతున్నట్లు విచారణలో తేలింది. నిందితుని పై కేసు నమోదు చేశారు.

## రూ 20 లక్షలకు విలువగల శ్రీ చైతన్య పుస్తకాల గది సీజ్

**ప్రవేట్ బిల్డింగ్ రూమ్ లో పాఠ్యపుస్తకాల విక్రయాలు**

**పాఠ్యపుస్తకాల గదిని సీజ్ చేసిన ఎం ఈ ఓ**

**నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మడం నేరం**

**తాండూరు ఎంఈఓ వెంకటయ్య గౌడ్**









**తాండూరు 25 జూన్ (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను ప్రవేట్ బిల్డింగ్ లో ఓ గదిని అద్దెకు తీసుకొని అధిక ధరలకు విక్రయిస్తుందని బిసి జేఏసీ నాయకులు ఇచ్చిన సమాచారంతో బుధవారం తాండూరు ఎంఈఓ వెంకటయ్య గౌడ్ ప్రవేట్ బిల్డింగ్ ఇంట్లో ఉన్న గది ని పరిశీలించారు.శ్రీ చైతన్య స్కూల్ ఇలా నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న పుస్తకాల స్టోర్ ను సీజ్ చేశారు. అంతకుముందు ఎంఈఓ వెంకటయ్య ఇంటి యజమాని కూడా హెచ్చరించారు. ఇంట్లో ఏం నడుస్తుందో తెలియకుండా ఇంటిని ఎద్దెకివ్వడం సరైన పద్ధతి కాదన్నారు. అద్దె ఇంట్లో స్కూల్ స్టోర్ ను ఏర్పాటు చేసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటయ్య గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తాండూర్ పట్టణ కేంద్రంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు మూడు రోజుల క్రితమే అన్ని పాఠశాల నిర్వాహకులను పిలిచి సమావేశం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నడపకూడదని పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు పాఠశాల లో అమ్మకూడదని హెచ్చరించినప్పటికీ శ్రీ చైతన్య స్కూల్ పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. ఇదివరకే శ్రీ చైతన్య స్కూల్ కు సోకాజు నోటీసు కూడా అందజేయడం జరిగిందన్నారు. దానితో కూడా శ్రీ చైతన్య స్కూల్ నిర్వాహకులకు మార్పు లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లైసెన్సు లేకుండా పుస్తకాలు అమ్మడం సరైన పద్ధతి కాదన్నారు. శ్రీ చైతన్య పాఠశాల స్టోర్లో 500 సెట్లు ఉన్నాయని సిబ్బంది తెలిపారు అన్నారు. పార్టీ విలువ సుమారు 20 లక్షల పైగా ఉంటుందని తెలిపారు. ఈ పాఠ్య పుస్తకాల వివరణ పై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు నివేదిక వచ్చిన తర్వాత స్కూల్ పై చర్యలు తప్పవని హెచ్చరించారు

# చిన్న హత్నూర్లో వైద్య శిబిరం.



**ఆదిలాబద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బజార్ హత్నూర్ పి ఎచ్ సి పరిధిలో గల చిన్న హత్నూర్ గ్రామంలో బుధవారం ఉదయం డాక్టర్ కుర్సెంగే భీంరావ్ అద్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అక్కడి జనానికి వైద్యఓ సేవలను అందించారు.వాన కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పరిసరాల శుభ్రత, వ్యక్తి గత శుభ్రతలు పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచనలు అందజేశారు వ్యాధులు, వాటి లక్షణాలు, తీసుకోవల్సిన శ్రద్ధ, జాగ్రత్తలను రోగులకు వైద్యులు అవగాహన కల్పించారు.వైద్య శిబిరం కు వచ్చిన రోగులకు బీపీ, షుగర్, జ్వరం, తదితర రోగాలకు పరీక్షలు చేసి తగు మందులు, మాత్రలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్ భీంరావ్, ఆరోగ్య విస్తరణ అధికారి సూర్య ప్రకాష్, కార్య కర్త గంగుబాయి, ఆరోగ్య సహాయకులు గాజుల రమేష్, ఆశా కార్య కర్త తదితరులు ఉన్నారు.

## విద్యుత్ తీగ తగిలి రైతు మృతి



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
విద్యుత్ శాఖ అధికారులనిర్లక్ష్యంతో రైతు నిండు ప్రాణం వెళ్లిందని మృతి చెందినరైతు కుటుంబ సభ్యులు ఆరోపించారు ఆదిలాబాద్ జిల్లా నేరేడిగొండ మండలంలోని లింగట్లగ్రామానికి చెందిన సాబ్లె సుభాష్ అనే రైతు తన పంటచేనులోని పత్తి పంటలో కలుపుతీస్తుండగా కిందకి వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తగిలిఅక్కడికక్కడే మృతి చెందాడు.తన చేనులో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయని పలుమార్లు విద్యుత్ అధికారులకు మోరపెట్టుకున్న పట్టించుకోలేదని దీంతో బుధవారం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం పోయిందని మృతి చెందిన రైతు బంధువులుఆరోపించారు. రైతు మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని,మృతుని కుటుంబానికినష్టపరిహారం అందజేసి బాధిత కుటుంబ సభ్యులను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సిరికొండ మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు .



**సిరికొండ జూన్ 25 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల. రేవంత్ రెడ్డి పిలుపుమేరకు రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు వేసిన సందర్భంగా రైతు సంబరాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ డెబ్బై లక్షల మంది రైతుల ఖాతాలలో తొమ్మిది వేల కోట్లుతొమ్మిది రోజుల్లో వారి ఖాతాలో రైతు భరోసా జమ చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం చెట్లకు, పుట్టలకు, బండలకు, వేసిందని, కానీ ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పంట పండించిన ప్రతి రైతు ఖాతాలో రైతుబంధు జమ చేసిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే.ఉత్తమ్, ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్రం. కోటేష్, వైస్ –చైర్మన్ షేశేరావు,డైరెక్టర్స్ పూర్క. జంగు బాపు, ప్రకాష్,ఆనంద్,సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్. ఇమామ్, పొన్న ఎక్స్ ఎంపీటీసీ బగునూరే. మాధవ్ పటేల్, జనరల్ సెక్రెటరీ నవీన్, కంచం.లక్ష్మణ్ రంజాన్,సాజీద్,షేక్. ఇమామ్, కిషన్ పటేల్, ఈశ్వర్,జింకమల్లేష్, పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేసిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 రిపబ్లిక్ న్యూస్ :** నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మండల పరిధిలోని పల్లు తండా లోని పూర్వ విద్యార్థి కిషన్ నాయక్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను డొనేట్ చేసిన సందర్భంగా ఈరోజు విద్యార్థులకు నోటు పుస్తకాలను విద్యార్థులకు అందజేసిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరు మంచిగా చదివి వారి తల్లిదండ్రులు మరియు చదువును నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా వారు అన్నారు .ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు ఉపాధ్యాయులు,కిషన్ నాయక్, నిల్య నాయక్, బన్సిలాల్,సురేష్,రాజు,గోపాల్, గంగారాం,ప్రహ్లాద్,రమేష్,దుబ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా ఎలగందుల రమేష్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 25( రిపబ్లిక్ న్యూస్)**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ రాజ్యసభ ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేశం సూచనతో జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మండలంలోని దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన ఎనగందుల రమేష్ ను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ నియామక ఉత్తర్వులు అందజేస్తూ, ఇట్టి నియామకం ఈనెల 25 నుండి అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన బీసీ యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, తిరుపురం రాంచందర్, ఎలుక భగవాన్ యాదవ్ లకు ఎలగందుల రమేష్ ధన్యవాదాలు తెలిపారు. మల్లాపూర్ మండలంలోని బీసీ కులాలన్నిటిని ఏకం చేసి, అన్ని గ్రామాల్లో బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి, బీసీల ఐక్యతకు, బీసీలు సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎనగందుల రమేష్ వెల్లడించారు.

# ప్రతికారంగానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

- పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి
- ఒంగోలులో జర్నలిస్ట్ కాలనీ, ప్రెస్ క్లబ్ నిర్మాణం
- రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఘనంగా ఏపీయుడబ్ల్యుజే రాష్ట్ర మహాసభ






**ఒంగోలు ప్రతినిధి, జూన్ 25, (రిపబ్లిక్ న్యూస్):** పత్రికారంగానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూల ధృక్పధంతో ఉన్నారని పలువురు రాష్ట్ర మంత్రులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఏపీయుడబ్ల్యుజే) 36వ రాష్ట్ర మహాసభ బుధవారం ఒంగోలు దక్షిణ బైపాస్ లోని విష్ణుప్రియ కన్వెన్షన్లో ఘనంగా జరిగింది. ఏపీయుడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్ లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ముందుగా వారు పలువురు యూనియన్ నాయకులు శాసనసభ్యులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని వారి సంక్షేమం కోసం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషిచేస్తుందని చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొండపి నియోజకవర్గ కేంద్రంలో పాత్రికేయులకు ఇళ్ల స్థలాల మంజూరుకు కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మాధ్యమాలు కూడా ఎన్నో వచ్చాయని దీనివల్ల ఏ వార్త అయినా వెంటనే ప్రజల వద్దకు చేరుతుందన్నారు. వార్తల విషయంలో పాత్రికేయులు అదేవిధంగా సామాజిక మాధ్యమాల వారు నిజాయితీగా ఉండాలని, ఫేక్ న్యూస్ను వ్యాపిం పజేస్తే అది సమాజానికి మంచిది కాదని అన్నారు. మంత్రి నిమ్మల రామానాయ డు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పాత్రికేయులు పట్టుకొమ్మల్లాంటి వారని అం దుకే పత్రికారంగాన్ని ఫోర్త్ ఎస్టేట్గా పిలుస్తారన్నారు. అటువంటి పత్రికారంగం మనుగడ సాగించటానికి తమ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అం దజేస్తుందన్నారు. గత ప్రభుత్వం పాత్రికేయుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆయన పేర్కొన్నారు. పాత్రికేయులకు అక్రిడిషన్ కార్డుల మంజూరు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రుల కమిటీని నియమించారని త్వరలో రాష్ట్రంలో అర్హులైన పాత్రికేయులందరికీ అక్రిడిషన్ కార్డుల మంజూరు చేస్తామన్నారు. అదేవిధంగా పాత్రికేయులకు ఇన్యూరెన్స్, హెల్త్ కార్డుల జారీ, ఇళ్ల స్థలాల మంజూరు విషయంలోను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబానికి పత్రికారంగంతో ఎంతో అనుబంధం ఉందని పాత్రికేయులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందజేయటానికి తాను సిద్ధంగా ఉంటానని అన్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ ఒంగోలులో జర్నలిస్ట్ కాలనీ నిర్మాణానికి తనవంతు సహకారాన్ని అందజేస్తానన్నారు. అదేవిధంగా తమ తాతగారైన దామచర్ల ఆంజనేయులు పేరిట తన స్వంత నిధులతో ప్రెస్బ నిర్మాణం చేస్తామని, అందులో ఇతర ప్రాంతాల జర్నలిస్టు వచ్చినప్పుడు విశ్రాంతి గదులను సైతం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) ప్రెసిడెంట్ కె.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయుల వేతన సవరణ చట్టం కార్యరూపం దాల్చలేదని, వేతన సవరణ జరిగి సుమారు 15 సంవత్సరాలు అవుతుందని దీనిపై ప్రజాప్రతినిధులు దృష్టిపెట్టాలని కోరారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిందని రాబోయే సం వత్సర కాలంలోనైనా పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని కోరారు. మంత్రుల కమిటీ సిఫారసుల మేరకు పాత్రికేయుల అక్రిడిషన్ కార్డుల జారీ కోసం జీ.వో రూపొందినప్పటికీ అది ఇంతవరకు రాష్ట్ర కేబినెట్ ఆమోదానికి నోచుకోలేదని వచ్చే కేబినెట్ సమావేశంలో ఆ జీ. వోను ఆమోదించేవిధంగా కృషిచేయాలని సభాధ్యక్షులు, ఏపీయుడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు కోరారు. కార్యక్రమంలో శాసనసభ్యులు బి. ఎన్. విజయ్కుమార్, డాక్టర్ ఉగ్ర నరసిం హా రెడ్డి, ఏలూరి సాంబశివ రావు,






ముత్తుముల అశోక్ రెడ్డి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, దర్శి తెదేపా ఇంఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఐజేయు జనరల్ సెక్రటరీ బల్వీందర్ సింగ్ జమ్ము, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్.ఎన్. సిన్హా, జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, ఏపీయుడబ్ల్యుజే ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.సురేష్, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వి.రమణ, దాసరి కనకయ్య, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు వెంకట్రావు, సరస్వతీ విద్యాసంస్థల అధినేత ఏ.వి. రమణా రెడ్డి, పలువురు యూనియన్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన యూనియన్ కార్యవర్గ ప్రతినిధులు, పెద్దసంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు, పాత్రికేయులు ఆలపించిన సినీగీతాలు, పద్యాలు విశేషంగా అలరించాయి. మహాసభ ప్రారంభానికి ముందు స్థానిక ప్రకాశం భవన్ దగ్గర నుంచి విష్ణుప్రియ కన్వెన్షన్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాత్రికేయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా దినోత్సవం

### సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహణ

### జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల క్రైం, జూన్ 25, (రిపబ్లిక్ న్యూస్):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు సంబంధిత అధికారులతో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆద్వర్యంలో సమీక్ష సమావేశం నివహించడం జరిగింది. ఈ సందర్భంగా మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 26న నిర్వహించడం జరుగుతుంది. కావున మాదకద్రవ్యరహిత సమాజాన్ని సాధించడం కొరకు జిల్లాలోని వివిధ కళాశాలలు, పాఠశాలలో నిర్వహించవలసిన అవగాహన కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజల సహకారాన్ని బలోపేతం చేయడానికి తీసుకోవలసిన చర్యలపై దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ రవికుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాముడు, జిల్లా వైద్యశాఖ అధికారి వెంకటరమణ, ఉమెన్ అండ్ చైల్డ్ డైరెక్టర్ లీలావతి, నంద్యాల గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఇన్స్పెక్టర్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ లక్ష్మణ్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య న్యాయవాదుల సంఘం ఏర్పాటు అభినందనీయం

- ట్రస్ట్ బోర్డు సభ్యులుగా ఆర్యవైశ్యులకు అవకాశాలు కల్పించాలి
- న్యాయవాదుల సంక్షేమ సంఘానికి టిడిపి సంపూర్ణ సహకారం
- న్యాయ రంగంలో విశేష సేవలకు శ్రీకారం
- మంత్రి టీజీ భరత్ ను కలిసిన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



**మహానంది, జూన్ 25,( రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య న్యాయవాదుల సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది, మహానందికి చెందిన గంగిశెట్టి రాజేశ్వరరావు, ఏపీ రాష్ట్ర ఆర్యవైశ్య అభివృద్ధి సంస్థ డైరెక్టర్ పరితాల వెంకటసుబ్బయ్య, ఏపీ హైకోర్టు ఆర్యవైశ్య న్యాయవాదుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీధర్ మూర్తి, శ్రీమతి సుధేశ్న, ప్రధాన కార్యదర్శులు, సెక్రటరీలు చిరంజీవి, ప్రశాంత్, గోదావర్తి కిరణ్ బాబు, తదితరులు బుధవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ను కలిసి ఏర్పాటు చేస్తున్న సంఘం యొక్క లక్ష్యాలు, దాని పాత్ర, సమాజానికి అందించే ప్రయోజనాలను మంత్రికి వివరించారు. వారు మాట్లాడుతూ ముఖ్యంగా న్యాయవాదుల ఐక్యత, న్యాయ సహాయ కార్యక్రమాల విస్తరణ, యువ న్యాయవాదుల ప్రోత్సాహం, సామాజిక న్యాయంపై చైతన్యం, సంఘస్థాపన, వృత్తి పరంగా ప్రతిష్టను పెంపొందించడమే కాకుండా ఆర్యవైశ్యుల సమూహబలాన్ని సమర్థవంతంగా వినియోగించేందుకు దోహదపడుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 27 లక్షలకు పైగా ఆర్యవైశ్యులు నివసిస్తున్న నేపథ్యంలో దేవదాయ శాఖ ఆలయాల ట్రస్టు బోర్డుల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని ప్రస్తావించారు. ఫ్యామిలీ హెల్త్ ఇన్సూరెన్స్, పిల్లల విదేశీ విద్యా అవకాశాలు, స్వగృహాల ప్రోత్సాహం లాంటి సంక్షేమ అంశాలపై ప్రభుత్వ మద్దతు పొందెందుకు సంఘం కృషి చేస్తుందన్నారు. వీటిపై తెలుగుదేశం పార్టీ సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని ఇలాంటి వృత్తిపరమైన సంఘాలు అభివృద్ధికి బాగా దోహదపడతాయన్నారు. ఆర్యవైశ్య న్యాయవాదుల సంఘం సామాజిక న్యాయం, సామాజిక భాగస్వామ్యం దిశగా ఒక మంచి ముందడుగు వేస్తుందన్నారు. న్యాయవాదులకు ఒక సంస్థాగత వేదిక ఏర్పడి న్యాయ రంగంలో సామాజిక సమానత్వానికి అవకాశాలు ఉన్నాయని మంత్రి అభినందించారు.



## మోస పూరిత ఏపీకే ఫైల్స్ జాగ్రత్త

### ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్




**ఓర్వకల్లు ప్రతినిధి(రిపబ్లిక్ న్యూస్ జూన్ 25)**
మోసపూరిత ఏపీకే ఫైల్స్ అప్రమత్తంగా ఉండాలని ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్ వాట్సాప్ లో సైబర్ నేరగాళ్లు మోషపూరితమైన పీఎం కిసా ను మోజన ఐసీసీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ఏపీకి ఎస్బిఐ ఏపీకే యోనా ఎస్ బి ఎల్ ఏపీకే వంటి ఫైల్స్ ఉన్న వ్యక్తిగత సమాచారం దొంగలించి అవకాశం ఉందన్నారు ఇలాంటి ఏపీకె ఫైల్స్ పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని బుధవారం రోజున ఎస్సై సునీల్ కుమార్ సూచించడం జరిగింది

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com